జై తెలంగాణ

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

రాష్ట్ర ఏర్పాటుకు పదేళ్లు.. వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం కనుల పండువగా జరిగాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు జాతీయ జెండాలు ఎగరవేసి వందనం చేశారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయిన సందర్భంగా మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగఫలితమే నేటి తెలంగాణ అని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు అమరులైన వారికి నివాళులర్పించారు.

– కుత్బుల్లాపూర్


షాపూర్‌నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి తదితరులు


ఎస్‌ఆర్ నాయక్‌నగర్‌లోని శ్రీసత్యవాణి స్కూల్‌లో..


జాతీయ జెండాను ఎగుర వేసిన కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ

బతుకంతా తెలంగాణకే..

రాష్ట్ర సాధనకు జీవితాన్ని ధారపోసిన ఉద్యమకారుడు రాజుచారి

- ఉద్యమ సమయంలో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం
- 60శాతంల కాలిన గాయాలతో బయటపడి ఇంటికే పరిమితం
- పెన్షన్ రాకపోవడంతో 2016లో నాలుక కోసుకుని నిరసన
- నేటికీ పెన్షన్ రాక ఆర్థిక ఇబ్బందులతో సతమతం
- పెన్షన్‌తో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వాలని వేడుకోలు


మంచానికే పరిమితమైన రాజుచారి


రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా సంతోషంలో జయకేతనం చూపిస్తూ..

సుభాష్‌నగర్: "పుట్టుక నీది.. చావు నీది.. **బతుకంతా తెలంగాణది**'' అన్నట్లుగా ఆ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేశాడు. కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు ఉద్యమానికి ఊపిరి పోశాడు. ప్రత్యేక రాష్ట్ర సాధనకై రెండు సార్లు ఆత్మహత్య చేసుకుని చావు అంచు వరకు వెళ్లొచ్చాడు. రెండు ఇళ్లను అమ్ముకొని సర్వస్వం కోల్పోయాడు. ప్రస్తుతం శరీరం సహకరించడం లేదు. చేతిలో చిల్లిగవ్వలేదు. మంచాన పడ్డాడు. ఏ ఒక్క ప్రజాప్రతినిధి, అధికారి పట్టించుకోలేదని సూరారం కాలనీకి చెందిన రాజుచారి అనే ఉద్యమకారుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

తెలంగాణ సాధనకు చావు అంచు వరకు..

ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారుడు రాజు చారి జై తెలంగాణ అంటూ రోడ్లపైకి వచ్చాడు. తెలంగాణ ఉద్యమం నుంచి చురుకుగా పాల్గొన్నానని... తెలంగాణ సాధనకు గతంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని చావు అంచు వరకు వెళ్లొచ్చానని 'సాక్షి'తో తెలిపారు. 60 శాతం కాలిన తనకు వికలాంగుల సర్టిఫికెట్ వచ్చింది. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే అప్పటి ఉపకమిషనర్ మమత అధికారులు బృందం తమ ఇంటికి వచ్చి తప్పకుండా వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

◆ పెన్షన్ రాలేదని సచివాలయం ఎదురుగా నాలుక కోసుకుని..

పెన్షన్ రాకపోవడంతో 2016లో సచివాలయం ఎదురుగా నాలుక కోసుకుని నిరసన తెలపగా పోలీసులు అడ్డుకొని ఆస్పత్రికి తరలించారని తెలిపారు. ఆ తర్వాత అధికారులు, నేతలు పరామర్శించి పెన్షన్ ఇప్పిస్తామన్నారు కానీ ఇప్పటి వరకు పెన్షన్ రాలేదని వాపోయాడు. ఇప్పటికీ అద్దె ఇంట్లో ఉంటూ దుర్భర జీవితాన్ని వెలదీస్తున్నానని రాజు చారి కన్నీరు మున్నీరయ్యారు. తనకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారని తెలిపాడు. ప్రతి నెల గోలీ(మందులు)ల మాత్రలు కొనుక్కోవడానికి కూడా ఇబ్బందిగా ఉందన్నారు.

అదుకోకుంటే ఆత్మహత్యే శరణ్యం

ప్రభుత్వం తక్షణమే తనకు వికలాంగుల కోటా కింద పెన్షన్ అందజేయాలని వేడుకున్నాడు. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే తనకు ఆత్మహత్యే శరణ్యమని కన్నీటి పర్యంతమయ్యాడు.


జగద్గిరిగుట్టలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్యగౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు


కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ జలీల్‌ఖాన్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు


కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో జీఎం శ్రీధర్‌రెడ్డి తదితరులు


గాజులరామారం సర్కిల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన ఉప కమిషనర్ మల్లారెడ్డి


గాజులరామరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


ప్రగతినగర్‌లో అమర వీరుల సంస్మరణ వద్ద నివాళులర్పిస్తున్న కొలన్ హన్మంతరెడ్డి తదితరులు


వెంకటేశ్వనగర్‌లోని బీపీఎస్ ఒలంపియాడ్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న పాఠశాల చైర్మన్ కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది


అయోధ్యనగర్‌లో జాతీయ జెండాకు గౌరవం వందనం చేస్తున్న బీజేపీ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి


దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సత్యనారాయణ, కౌన్సిలర్లు


జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో బీజేపీ జిల్లా స్పోక్స్‌పర్సన్ సురేష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, నాయకులు


చింతల్‌లో జరిగిన వేడుకల్లో కొట్టి సదానంద్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్, నాయకులు


జగద్గిరిగుట్టలో సీపీఐ ఉమామహేష్ తదితరులు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చింతల్: సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సీబీడీ బోయిన్‌పల్లి పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని బోయిన్‌పల్లి ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రాగా టూల్స్ సబ్ స్టేషన్ పరిధి రసూల్ ఫార్మా పరిధిలో రంగారెడ్డి నగర్, శ్రీ సాయి రెసిడెన్సి విరూపాక్ష లేబరేటరీ, ఎస్‌కేఎం టెక్నాలజీ ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు..

◆ ఈశ్వర్ విమల్ ఫీటర్ పరిధిలోని గాంధీనగర్, శివాజీ స్టాచ్యూ, ఆల్ఫా కాంప్లెక్స్, ఈశ్వర్ విమల్ ప్రాంతాల్లో ఉదయం ఉదయం 7 నుంచి 8గంటల వరకు..

◆ ప్రశాంత్‌నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని గణేష్ కాంత ప్రశాంత్ నగర్ ఎన్‌కే టూల్స్ కోర్టు కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు..

◆ బోయిన్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని అక్షయ ఎంక్లేవ్ వెజిటేబుల్ మార్కెట్ ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డు జీహెచ్‌ఎంసీ ఫతేనగర్, కట్ట మైసమ్మ టెంపుల్, జీహెచ్‌ఎంసీ పార్క్ తదితర పారిశ్రామికవాడలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు..

◆ బోయిన్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గౌతమ్‌నగర్ ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డు, శ్రీసాయినాథ్‌నగర్‌లోని ఎస్‌ఎస్‌కే స్కూల్, మహాత్మనగర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని బోయిన్‌పల్లి ఏడీఈ కోరారు.

కొంపల్లి సెక్షన్ పరిధిలో..

కుత్బుల్లాపూర్: విద్యుత్ ఫీడర్ల నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడనున్నాయని కొంపల్లి సెక్షన్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. జీబీఆర్ ఫీడర్ పరిధిలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ రోడ్డు, రిలయెన్స్ పెట్రోల్ బంక్, సయ్యద్‌నగర్, ప్యారడైజ్ రోడ్డు, టొబాకో కంపెనీ, జీబీఆర్ కల్చరల్ క్లబ్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు... ఎన్‌సీఎల్ ఫీడర్ పరిధిలోని కేపీఆర్ ఫంక్షన్‌హాల్ లైన్, ప్రజయ్ అపార్ట్‌మెంట్స్, మనభూమి ఎన్‌క్లేవ్, వెన్‌సాయి అపార్ట్‌మెంట్స్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత

ఎన్నికల అబ్జర్వర్ ప్రియాంక శుక్లా



కుత్బుల్లాపూర్: లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ఈనెల 4న జరుగనున్న నేపథ్యంలో ఆదివారం కీసర మండల బోగారంలోని హోలీమేరి ఇంజినీరింగ్ కళాశాలను మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ ప్రియాంక శుక్లా సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ జరిగే హాలులో ఏర్పాట్లపై పియాంక శుక్ల అధికారులతో చర్చించారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. 22 రౌండ్లలో జరిగే ఓట్ల లెక్కింపు నేపథ్యంలో 28 టేబుళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రియాంక శుక్లా వెంట మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు ఉన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్


ప్రయాణికురాలికి మొబైల్ ఫోన్‌ను అందజేస్తున్న ఆటో డ్రైవర్ అర్బాజ్

సుభాష్‌నగర్: ప్రయాణికురాలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ఆటో డ్రైవర్ సురక్షితంగా అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. కొంపల్లిలోని దూలపల్లి చౌరస్తా నుండి అర్బాజ్ అనే ఆటో డ్రైవర్ ఆదివారం సాయంత్రం ప్రయాణికులను ఎక్కించుకొని బహదూర్‌పల్లికి వెళ్లాడు. అందులో ప్రయాణిస్తున్న ఓ మహిళా ప్రయాణికురాలు తన మొబైల్ ఫోన్‌ను ఆటోలో మర్చిపోయింది. ఇది గమనించిన ఆటో డ్రైవర్ ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ సమాచారం అందించాడు. ఈ క్రమంలో సదరు మహిళా వెతుక్కుంటూ కొంపల్లికి రాగా ఆటో డ్రైవర్ ఆమెకు మొబైల్ ఫోన్ అందించాడు.

బైరుని చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

మృతదేహం కోసం గాలిస్తున్న పోలీసులు


బైరుని చెరువులో మృతదేహం కోసం గాలిస్తున్న పోలీసులు

నిజాంపేట్: బాచుపల్లిలోని బైరుని చెరువులో ఓ మహిళ దూకి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... రాజీవ్‌గాంధీనగర్‌లో నివాసం ఉండే వెంకటమ్మ(45)కు బంధువులతో శనివారం గోడవ జరిగింది. తీవ్ర మనస్థాపం చెందిన ఆమె ఆదివారం సాయంత్రం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వెంకటమ్మ మృతదేహం కోసం గాలిస్తున్నారు.

ఈదురుగాలుల వర్ష బీభత్సం

ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి ప్రధాన రోడ్లు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో మురుగు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలు, బస్తీల్లో వర్షపు నీరు రోడ్లపైనే నిలిచిపోయింది. ముఖ్యంగా ఈదురు గాలులు బలంగా వీయడంతో చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. అదే విధంగా పలు ఏరియాల్లో చెట్ల కొమ్మలు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లపై తెగి పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

– కుత్బుల్లాపూర్


సాగర్ టైలర్స్ సమీపంలో..


కుత్బుల్లాపూర్ మహానగర్ ఎస్టేట్‌లో..


జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలో..


కుత్బుల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద నేలకొరిగిన చెట్టు


అంగడిపేట్‌లోని కాస్ట్ హోటల్ వద్ద సర్వీస్ రోడ్డులో విరిగిపడిన చెట్ల కొమ్మలు


శ్రీదుర్గా ఎస్టేట్స్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పడిన చెట్టు


వేంకటేశ్వరకాలనీ హనుమాన్ దేవాలయం వద్ద..